క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు



చిన్నారులతో ముచ్చటిస్తున్న పీడీ శాంతకుమారి

జామి: స్థానిక ఏ.బి.నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ పీడీ శాంతకుమారి శనివారం తనిఖీలు నిర్వహించారు. కేంద్రంలో చిన్నారులకు తూకం వేసి బరువు పరిశీలించా రు. అలాగే చిన్నారుల కోసం వండిన భోజనంతో పాటు కిచెన్ గార్డెన్ పరిశీలించారు.గర్భిణులు, బాలింతలకు సరుకులు సక్ర మంగా అందిస్తున్నారా లేదా అని అంగన్‌వాడీ కార్యకర్త కనక మహాలక్ష్మిని ఆరా తీశారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య అందించాలని సూచించారు.

పెదమానాపురంలో పశుగణన



పశుగణనను పరిశీలిస్తున్న జేడి వై.వి.రమణ

దత్తిరాజేరు: మండలంలోని పెదమానాపురం గ్రామంలో పశువైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం పశుగణన నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా పశుసంవర్ధకశాఖ జేడీ వై.వి.రమణ పరిశీలించారు. పశు వైద్యాధికారి దినేష్‌తో కలిసి అఖిల భారత 21వ పశుగణనకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పశుగణన కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియో గం చేసుకోవాలని సూచించారు. 2025 ఫిబ్ర వరి 28వ తేదీ వరకు పశుగణన కొనసాగుతుందని, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు గ్రామాల్లో ఇంటింటికీ వచ్చి పశువుల సమాచారాన్ని సేకరిస్తారని, వారికి పాడి రైతులు సహకరించాలని కోరారు.

కేజీబీవీ సందర్శన



స్టాక్ రూమ్‌లో కూరగాయలు, వంటసామాన్లను పరిశీలిస్తున్న ఎంఈఓ-2 బాలభాస్కరరావు

వేపాడ: బక్కునాయుడుపేట గ్రామంలోని కస్తుర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని(కేజీబీవీ) ఎంఈఓ-2 బాలభాస్కరరావు శనివారం సందర్శించారు. విద్యార్థినుల తో మాట్లాడి వసతులు, సమస్యలపై ఆరాతీశారు. పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధతపై పదోతరగతి విద్యార్థినులకు సూచనలు చేశారు.శతశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచిపేరు తేవాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయినులకు సూచించారు. అనంతరం వంటశాల, స్టాకు రూమ్‌లో స్టాకును పరిశీలించారు.

లింగాలవలసలో వైద్యశిబిరం



శిబిరంలో సేవలందిస్తున్న డాక్టర్ పుష్పాంజలి

గజపతినగరం: లింగాలవలస గ్రామంలో మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి పుష్పాంజలి ఆధ్వర్యంలో శనివారం 104 వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యసిబ్బందితో కలిసి 65 మందికి వివిధ వైద్యపరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ప్రజలకు ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. అనంతరం గృహసందర్శన చేసి గర్భిణులకు, వృద్ధులకు వైద్యసేవలందించారు.

మెనూ, నాణ్యత పాటించాలి



భోజనాలను పరిశీలిస్తున్న పేరెంట్స్ కమిటీ చైర్మన్ సురేష్, సభ్యులు

చీపురుపల్లి: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాలను పేరెంట్స్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, కమిటీ సభ్యులు శనివారం పరిశీలించారు. భోజనాల నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు భోజనాలను పరిశీలించినట్లు సురేష్ తెలిపారు. వంటకాలను రుచిచూసి పథకం నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పక్కాగా మెనూ, నాణ్యత పాటించాలని, వంటపాత్రలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. మెనూ పాటించకున్నా, నాణ్యత లోపించినా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. పేరెంట్స్ కమిటీ సభ్యులు బి.గురునాథ్, పి.శంకర్, లక్ష్మి, సత్యవతి, ఉషారాణి, బి.లక్ష్మి పాల్గొన్నారు.

గీతా మందిరంలో మండలారాధన

చీపురుపల్లి: పట్టణంలోని కొత్తగవిడి వీధి గీతా మందిరంలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక మండల ఆరాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గీతాసత్సంగ్ సేవాశ్రమ సభ్యులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 వరకు రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు గీతా పారాయణం, భాగవతం, హైందవ ధర్మం, సామూహిక గీతా హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

- తోటపల్లి కాలువ ద్వారా ఖరీఫ్ వరి పంటకు అందని నీరు
- కరుణించని వరుణుడు
- పంటను ఆశిస్తున్న తెగుళ్లు, పలు ప్రాంతాల్లో ఎండిపోతున్న పంట



రెడ్డిపేట సమీపంలో ఎండిపోయిన వరి పంట

కాలువ ఉన్నా.. ప్రయోజనం సున్నా



నీరు లేని తోటపల్లి కుడి ప్రధాన కాలువ

చీపురుపల్లి: మండలంలో ఖరీఫ్ వరి నాట్లు ముందుగా వేసిన చోట మరో ఇరవై రోజుల్లో కోతలు ప్రారంభంకానున్నాయి. వెనుక నుంచి నాట్లు వేసిన చోట డిసెంబర్ నెల తొలివారంలో కోతలు ప్రారంభ మవుతాయి. వెనుక నుంచి వరి నాట్లు వేసిన చోట పంటకు ప్రస్తుత దశలో నీటితడులు ఎంతో అవసరం. వరుణుడు కరుణించకపోవడం, తోటపల్లి కుడి ప్రధాన కాలువ నుంచి అధికారులు నీటిని విడిచిపెట్టకపోవడంతో పంటకు నీటితడులు అందడం లేదు. మండలంలోని రెడ్డిపేట, విజయరాంపురం, రావి వలస పరిసర ప్రాంతాల్లో వెనుక నుంచి నాట్లు వేశారు. పంటకు నీరు అందకపోవ డంతో పాటు అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో కొన్నిచోట్ల పంట పొలాలు బీటలు వారుతుండగా, మరికొన్ని చోట్లపంటను తెగుళ్లు ఆశించి ఎండిపోతు న్నాయి. కొంతమంది రైతులు దూర ప్రాంతాల నుంచి పైపుల ద్వారా నీరు తీసుకొచ్చి పంటకు అందిస్తున్నారు. పంట పొలాల మధ్య నుంచే తోటపల్లి కుడి ప్రధాన కాలువ ఉన్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్‌లో సాగు ముమ్మరంగా ఉన్నప్పుడే తోటపల్లి కాలువ నుంచి నీరు రాలేదని ఇప్పుడు ఇంకా నీరు వస్తుందని ఆశ లేదని రైతులు అంటున్నారు.

4009 హెక్టార్లలో పంటల సాగు

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి చీపురుపల్లి మండలంలో 4009 హెక్టార్లలో రైతులు వివిధ పంటలు సాగు చేస్తున్నారు. అందులో అత్యధికంగా 2,410 హెక్టార్లలో వరి పంట, 1,430 హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేస్తున్నారు.169 హెక్టార్లలో వేరుశనగ, చెరకు, అరటితో పాటు కూరగాయలు, తదితర పంటలు సాగు చేస్తున్నా రు. ఈపంటలకు తోటపల్లి కాలువ ద్వారా సాగునీరు అందించాల్సి ఉన్నప్పటికీ ఇంతవరకు ఈ ఏడాది చుక్క నీరు కూడా అందలేదని రైతులు చెబుతున్నారు. తోటపల్లి కాలువను ఆనుకుని ఉన్న పంట పొలాలే ఎండిపోతున్నాయి. మరి కొద్ది రోజుల్లో రబీ సీజన్ ప్రారంభం కానుంది. రబీ సీజన్‌లో మినుము, పెసర జొన్న, రాగులు, మొక్కజొన్న తదితర పంటలు సాగు చేస్తారు. ఖరీఫ్ సీజన్‌లోనే తోటపల్లి కాలువ నుంచి నీరు అందించని అధికార యంత్రాంగం రబీసాగుకు నీరు అందిస్తున్న నమ్మకం లేదని రైతులు అంటున్నారు. వర్షాలు కురవక, తోటపల్లి కాలువ నుంచి నీరు రాక ఎలా సాగు చేయాలని రైతులు తలలు పట్టుకుంటున్నారు.

ఆరోపణలు వాస్తవం కాదు

- ఎస్‌కోట ఐఎంఏ సభ్యులు
- ఆరోగ్య లోపాలతో పుట్టిన బిడ్డకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు వెల్లడి
- వైద్యులను బెదిరించడం, విమర్శించడం తగదు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు

శృంగవరపుకోట: పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి వైద్యులపై గర్భిణి కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని, వివిధ ఆరోగ్యలోపాలతో పుట్టిన బిడ్డకు మెరుగైన వైద్యసేవలు అందించినట్టు ఎస్.కోట ఇండియన్ మెడికల్ అసోషియేషన్ సభ్యులు స్పష్టంచేశారు. ఎస్.కోటలో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వైద్యురాలు డా.వరలక్ష్మి మాట్లాడుతూ 9నెలల పాటు వేరే ప్రాంతంలో వైద్యం చేయించుకున్న గర్భిణి సీహెచ్ రమ్య గతనెల 23న ఉదయం శిశువులో కదలికలు లేవని ఆస్పత్రికి వచ్చారు. ప్రాథమిక వైద్యం చేసి రాత్రి వరకు సాధారణ ప్రసవం కోసం వేచిచూశాం. గర్భిణి కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు సిజేరియన్ చేశాం. పేగులు బయటకు ఉన్న బిడ్డకు గర్భిణి జన్మనిచ్చింది. వెంటనే విశాఖ కేజీహెచ్‌కు రిఫర్ చేస్తామని చెబితే మెడికవర్‌కు పంపాలని రమ్య కుటుంబ సభ్యులు కోరారు. ఆస్పత్రి అంబులెన్స్‌లోనే పంపించాం. ఎక్కడా నిర్లక్ష్యానికి తావు లేదన్నారు. డాక్టర్ ఆర్.త్రినాథరావు మాట్లాడుతూ కొన్ని సమస్యలు స్కాన్‌లలోనూ నిర్ధారణకావు. ముడ్డికి రంధ్రం లేకపోవడం, నాలుక అంగుటితో కలిసిపోవడం, పేగులు బయట ఉండటం, నాలుక రెండుగా చీలి ఉండడం లాంటివి బిడ్డ పుట్టాక తెలుస్తాయి. ఈ కేసు విషయంలో కూడా అదే జరిగింది. బిడ్డ పుట్టడమే పేగులు బయట ఉండి పుట్టాడు. లక్ష మందిలో ఒకరికి ఇలా జరిగే అవకాశం ఉంది. దీనిలో డాక్టర్ల నిర్లక్ష్యం, ప్రమేయం ఉందని ఆరోపించడం తగదు. ఆరోగ్యాన్ని బాగుచేసేందుకే వైద్యులు పనిచేస్తారని గుర్తించాలి. అనవసరంగా వైద్యులపై భౌతికదాడులు చేయడం, బెదిరింపులకు దిగడం, ఆందోళనలతో వైద్యులను మనోవేదనకు గురిచేయడం సరికాదు. ప్రస్తుతం బిడ్డకు వైద్య సేవలు అందిస్తున్న మెడికవర్ ఆస్పత్రి నియోనెటాలజిస్ట్ డా.సాయిసునీల్ కిశోర్ మాట్లాడుతూ గత నెల 23న రాత్రి ఆస్పత్రికి రాగానే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేశాం. బిడ్డ గ్యాస్ట్రోస్కైసిస్‌తో పుట్టాడు. తొలి సర్జరీ చేశాం. 50 శాతం సమస్య క్లియర్ అయ్యింది. 2వ సర్జరీ చేయాల్సి ఉంది. టిఫ్ఫా వంటి స్కాన్‌లో తెలియని సమస్యలు బిడ్డ పుట్టిన తర్వాతనే తెలుస్తాయన్నారు. తల్లీ బిడ్డలను రక్షించేందుకు కష్టపడే వైద్యుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలాంటి ఆరోపణలు సరికాదన్నారు. మరో పీడియాట్రిక్ సర్జన్ భాస్కర్‌రెడ్డి బిడ్డ పరిస్థితిని వీడియోలో విలేకరులకు వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.కోట వైద్యులు సోమశేఖర్, వేణు, కార్తీక్, మధుబాల, ఫణిశ్రీ, కిశోర్, ఎస్.ఎ.చారి తదితరులు వాస్తవాలు ప్రజలకు తెలియడం కోసమే సమావేశం ఏర్పాటు చేశామన్నారు.

ఎరువుల సరఫరాలో విఫలం



తాగునీటి సరఫరాపై వివరణ ఇస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిశోర్

గుర్ల: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువుల సరఫరా చేయడంలో వ్యవసాయ అధికారులు విఫలమయ్యారని మండల పరిషత్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొట్నూరు ప్రమీల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. అధికారులు శాఖల వారీగా ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఏఓ ఎం.తిరుపతిరావు వ్యవసాయ శాఖకు సంబంధించి సభకు వివరిస్తుండగా పలుగ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు స్పందించారు. ఖరీఫ్ సీజన్‌లో సకాలంలో ఎరువులు అందక రైతులు ఇబ్బందులు పడ్డారని, ప్రైవేటు దుకాణాల నిర్వాహకులు కృత్రిమ కొరత సృష్టించారన్నా రు. గూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు ఎలాంటి తప్పు చేయక పోయినా తొలగించారని, ఇది సబబు కాదని వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు ఎంఈఓ భానుప్రకాష్‌ను నిలదీశారు. ఎంఈఓ స్పందిస్తూ మండల కమిటీ సిఫార్సుల ఆదారంగా తొలగించామని వివరణ ఇచ్చారు. మండలంలోని డయేరి యా ప్రభావిత గ్రామాల్లో దాదాపుగా 20 రోజులుగా ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీరు అందిస్తున్నామని గుర్ల, గూడెం సర్పంచ్‌లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిశోర్ స్పందిస్తూ సొలిపిసోమరాజుపేట వద్ద ఉన్న రక్షిత మంచినీటి పథకం నుంచి మరో మూడు రోజుల్లో కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఎటు వంటి తీర్మానాలు, బిల్లులు ఆమోదించడం లేదని ఎంపీడీఓ శేషుబాబు తెలిపారు. జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు గడువు పెంచండి



మాట్లాడుతున్న పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, తదితరులు

మెరకముడిదాం: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధి ఓటు హక్కు నమోదుకు గడువు పెంచాలని పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆల్తి రాంబాబు కోరారు. మండల పీఆర్టీయూ సంఘ ప్రతినిధులతో కలిసి చినబంటుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు దరఖాస్తులు అందజేసేందుకు ఎన్నికల కమిషన్ ఈనెల 6వ తేదీ వరకు గడువు విధించిందని, ఈగడువును మరో 15 రోజులు పెంచాలని కోరారు. వర్షాల కారణంగా పాఠశాలలకు ఇచ్చిన సెలవులు, దసరా సెలవుల వల్ల చాలా మంది ఉపాధ్యాయులు ఓటరు నమోదును పూర్తి చేసుకోలేకపోయారన్నారు. ఈవిషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టిలోపెట్టుకొని ఉపాధ్యా యుల కోరిక మేరకు గడువు పెంచాలని అభ్యర్థించారు. పీఆర్టీయూ మండలఅధ్యక్షుడు ఆర్.సింహాద్రి, జిల్లా ఉపాధ్యక్షుడు టి.మహేష్, జిల్లా కార్యదర్శి ఆల్తి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

నేడు యూటీఎఫ్ మహాసభ

జామి: మండల కేంద్రంలోని అల్లువీధి ప్రాథమిక పాఠశాలలో యూటీఎఫ్ మండలశాఖ స్వర్ణోత్సవ మహాసభను ఆదివారం నిర్వ హించనున్నట్లు యూటీఎఫ్ మండల ప్రధానకార్యదర్శి తాతంనాయుడు శనివారం తెలిపారు. ఉదయం 9గంటలకు సభ ప్రారం భమవుతుందని, ముందుగా ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించనున్నట్లు చెప్పారు. అనంతరం యూటీఎఫ్ మండల నూతన క మిటీ ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ హాజరవుతారని తెలిపారు.

గిరిశిఖర మారిక గ్రామ రోడ్డు పరిశీలన



మారిక గ్రామరోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

వేపాడ: మండలంలోని కరకవలస పంచాయతీ శివారు గిరిశిఖర మారిక గ్రామం రోడ్డును పీఆర్ పీఐయూ డీఈ సత్యనారాయణమూర్తి, శనివారం పరిశీలించారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకంలో భాగంగా మారిక గ్రామానికి మంజూరైన రోడ్డు పనులు నిలిచిపోవడంతో గిరిజనులు ఇటీవల కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలమేరకు డీఈ, ఇతర అధికారులు రోడ్డును పరిశీలించి, స్థానికులతో మాట్లా డారు. వర్షాకాలం వల్ల పనులు నిలిచిపోయాయని, ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చి త్వరలో పనులు ప్రారంభిస్తామని గిరిజనులకు అధికారులు చెప్పారు. డీఈ వెంట పీఆర్‌పీఐయూ జేఈ ఐశ్వర్య, గ్రామపెద్దలు జి.భారతి, సూర్యం ఉన్నారు.

వైభవంగా ఆలయ ప్రారంభం



పూజలు చేస్తున్న సంతపేట గ్రామస్తులు

లక్కవరపుకోట: మండలంలోని సంతపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన నీలకంఠేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు ఏ.శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు.

దళిత సర్పంచ్ అంటే అంత చులకనా..?



పంచాయతీ అనుమతి లేకుండా చేస్తున్న పనులను చూపిస్తున్న సర్పంచ్ వాణి

గంట్యాడ: దళిత, మహిళా సర్పంచ్ అంటే అధికారులకు ఎందుకు అంత చులకనా అని బుడతానపల్లి సర్పంచ్ అలమండ వాణి ప్రశ్నించారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో తనకు తెలియజేయకుండా, పంచాయతీ అనుమతి లేకుండా ఉపాధి నిధులతో సీసీరోడ్లు, సీసీ కాలువ నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. దళితులు అంటే మండలస్థాయి అధికారులకు అంత చిన్నచూపు అని ప్రశ్నించారు. అధికారులు తీరు మార్చుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

నందెన్న ఉత్సవాలు



గంగచోళ్లపెంట గ్రామంలో నందెన్న ఉత్సవాలు శనివారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. డప్పు వాయిద్యాల మధ్య శివపార్వతుల విగ్రహాన్ని గజపతినగరం నుంచి గ్రామం వరకు మహిళలు తలపై మోసుకుంటూ తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఏటా ఖరీఫ్ వరి పంట పొట్టదశలో ఉన్న సమయంలో నందెన్న ఉత్సవాలు చేయడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్తులు చెప్పారు.

– గజపతినగరం

శుభ్ దిన్ భోజన్



శాశనపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం 'శుభ్ దిన్ భోజన్' కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయిని జి.శ్రీదేవి తన తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థులు, గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయిని శ్రీదేవిని హెచ్ఎం వర్రి పైడుపునాయుడు అభినందించారు.

– జామి

కార్తీక మాసం ప్రారంభం



కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా దేవుపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో అర్చకులు దూసి శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆలయ ఆవరణలోని శివలింగానికి అభిషేకాలు, అమ్మవారికి విశేష పూజలు చేశారు.

– బొండపల్లి

ఇంట్లోకి చొరబడిన కొండచిలువ



తుమ్మికాపల్లి గేటు సమీపంలోని జనార్దన్ నగర్ కాలనీలో శుక్రవారం రాత్రి కొండ చిలువ హల్‌చల్ చేసింది. కాలనీలోని ఓ ఇంట్లోకి కొండచిలువ చొరబడింది. ఇంట్లో వ్యక్తులు భయంతో వణికిపోయారు. వెంటనే సమీపంలోని వినాయక్‌నగర్‌లో ఉంటున్న పాములు పట్టే నాగుబిల్లి సత్యనారాయణకు సమాచారం అందించారు. ఆయన అక్కడికి చేరుకుని కొండ చిలువను పట్టి ఒక గోనె సంచిలో వేసి ఊరికి దూరంగా ఉన్న తుప్పల్లో విడిచిపెట్టడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.

– కొత్తవలస

సర్పంచ్‌ల ఆధ్వర్యంలోనే పనులు చేపట్టాలి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్‌లు, జెడ్పీటీసీ నరసింహమూర్తి

గంట్యాడ: ఉపాధి హామీ నిధులతో మంజూరయ్యే పనులను సర్పంచ్‌ల ఆధ్వర్యంలోనే చేపట్టాలని జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, మండలంలోని పలుగ్రామాల సర్పంచ్‌లు, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్ డిమాండ్ చేశారు. వెండర్ విధానాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధులను వెండర్స్ పేరిట టీడీపీ కార్యకర్తలకు దోచి పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. గ్రామసభల్లో పంచాయతీలు తీర్మానించి, సర్పంచ్‌లు,వార్డు మెంబర్లు ఆమోదం తెలిపిన పనులనే చేయించాలని, వాటికే నిధులు మంజూరు చేయాలన్నారు. సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తూ వెండర్ కోడ్ విధానాన్ని అమలు చేస్తే న్యాయపోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జాగరపు అప్పారావు, నాయకులు లచ్చిరెడ్డి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బొండపల్లి: రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్ సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు గొట్లాం హైస్కూల్ నుంచి ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం బి.శ్రీరామాచారి శనివారం తెలిపారు. బొబ్బిలిలోని చింతాడ హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని చెప్పారు. అండర్-17 విభాగంలో పి.వెంకట స్వామి, పి.జావేద్, బి.యశ్వంత్, ఏ.సుశాంత్, అండర్-14 విభాగంలో పి.ధనుష్, జి.దుర్గాప్రసాద్ రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా తరఫున అర్హత సాధించారు. ఈనెల 6,7వ తేదీల్లో కడపలోని పులివెందులలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొనను న్నారు. విద్యార్థులను హెచ్ఎంతో పాటు పీడీలు యు.సత్యానంద్, ఎల్.వి.రమణ, ఉపాధ్యాయులు అభినందించారు.

గణిత దీప్తి పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు గణితదీప్తి పుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ-2 బాలభాస్కరరావు

వేపాడ: మండలంలోని సోంపురం ఉన్న ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు అదే పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయుడు రవిశంకర్, కేజీ బీవీలో హిందీ పండిట్‌గా పని చేస్తున్న అనురాధ దంపతులు గణిత దీప్తి పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు.అలాగే సోంపురం ప్రాథమిక పాఠశాలలో 1,2వ తరగతుల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, విద్యాసామగ్రి అందజేశారు. ఎంఈఓ -2 బాలభాస్కరరావు, హైస్కూల్ హెచ్ఎం బి.పి.ఎ.రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొడౌన్ల నిర్మాణం పరిశీలన



బక్కునాయుడుపేట వద్ద నిర్మిస్తున్న గొడౌన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

వేపాడ: మండలంలోని బక్కునాయుడుపేట, జాకేరులో నిర్మిస్తున్న గొడౌన్లను నాబార్డు డీడీఎం టి.నాగార్జున, ఇతర అధికారులు శనివారం పరిశీలించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో నాబార్డు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో వీటి నిర్మాణాలు ప్రారంభించారు. ప్రస్తుతం గొడౌన్ల నిర్మాణం తుది దశకు చేరుకుంది. మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు అధికారులు సూచించారు. కో-ఆపరేటివ్ బ్యాంక్ డీసీఓ పి.రమేష్,, డీసీసీబీ జీఎం సత్యనారాయణ, ఆర్ డబ్ల్యూఎస్ డీఈఈ పైడిరాజు, మార్కెటింగ్ డీఈ ఐ.నారాయణ, వేపాడ డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ జి.వి.రవికిరణ్, వేపాడ పీఏసీఎస్ సీఈఓ పి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ యూత్ ఫెస్ట్‌కు అర్హత



స్టేట్ యూత్ ఫెస్ట్‌కు అర్హత సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

శృంగవరపుకోట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు స్టేట్ యూత్ ఫెస్టివల్‌లో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారు. జిల్లా నెహ్రూ యువజన కేంద్రం, యువజన సర్వీసులశాఖ నేతృత్వంలో ఇటీవల నిర్వహించిన యూత్ ఫెస్టివల్‌లో స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించి రూ.5 వేల నగదు ప్రోత్సాహక బహుమతి అందుకున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.కేశవరావు శనివారం తెలిపారు. వీరి ప్రతిభను గుర్తించిన యువజన సర్వీసులశాఖ రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న యూత్ ఫెస్టివల్‌కు జిల్లా తరఫున వీరిని పంపించనుందని వైఆర్‌సీ కో-ఆర్డినేటర్ చల్లా శ్రీనివాసరావు చెప్పారు.